524) రీతిగౌళ

************************************************************************************************************************************


************************************************************************************************************************************

ప॥ నీటి నడుమ డిచితే నేడు రెండౌనా। యేటికింక గొంకేవు యింతి జేకోవయ్యా॥

చ॥ వాసుల జందురులోనె వడిగందు గుద్దుగాక। కాసే వెన్నెలలోన గందు గలదా।
ఆసల మోమున గోపమటు నీపై జల్లెగాక। యీ సతికి మతిగోప మింతయిన నున్నదా॥

చ॥ కొలనిలో కలువల కొట్టగొన వాడివాక। అలరు బరిమళము లవియూ వాడె।
సొలసి చూచిన యింతి చూపులె వాడిగాక। నలువంక గన్నులలో నవ్వులవాడా॥

చ॥ అంది నారికేళపు గాయకు బైనె గట్టిగాక। కందువలోనూ నట్టె గట్టియయ్యీనా।
పొందిన శ్రీవేంకటేశ పొలతిపై గుట్టుగాక। గొందినె కూడిన యింతి గుణము కఠినమా॥